# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

సోమవారం 16 మార్చి 2026


## పల్లె జనం మధ్య... “మన పల్లె -- మన నీరు”

వర్షపు నీటి సంరక్షణ పనులకు శ్రీకారం.. కాలసముద్రంలో కలెక్టర్ శ్యాంప్రసాద్.
7 కి మీ పరిధిలో కాలువ విస్తరణ పనులు ప్రారంభం.



కదిరి మార్చి 15 సీమ వార్త.

జిల్లాలో వర్షపు నీటి సంరక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో, “మన పల్లె -- మన నీరు” కార్యక్రమంలో భాగంగా కదిరి మండల పరిధిలోని దిగువ చెరువు -- కాలసముద్రం సరఫరా కాలువ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మరియు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదివారం అధికారికంగా ప్రారంభించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండల పరిధిలో - మిగతా3లో

## సర్కార్ విందులో “సలామ లేకుం”..!!





....పుట్టపర్తిలో... ఘనంగా ప్రభుత్వ ఇఫ్తార్ విందు.

.... ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో విందు.









పుట్టపర్తి, మార్చి 15, సీమ వార్త

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని గణేష్ సర్కిల్ వద్ద గల ప్రభుత్వ మైనారిటీ షాదీ మహల్‌లో ఆదివారం సాయంత్రం ప్రభుత్వ ఇఫ్తార్ విందు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ప్రార్థనల్లో పాల్గొని, అనంతరం విందులో పాలుపంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా (మత సామరస్యం) చాటిచెప్పేలా ఈ విందులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి నిలువుటద్దమని పేర్కొన్నారు. జిల్లాలోని ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఏళ్ల సమస్యకు.. 8 నెలల్లో పరిష్కారం

ఎట్టకేలకు రాప్తాడు రైల్వే బ్రిడ్జి ప్రారంభం

ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి

ఆట్టహాసంగా బ్రిడ్జి ప్రారంభోత్సవం.. భారీగా పాల్గొన్న ప్రజలు

బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్

బ్రిడ్జ్ పై రోడ్డు బాగా ఉందని అతివేగంగా వెళ్లవద్దని ఎమ్మెల్యే సునీత సూచన



రాప్తాడు మార్చి 15 సీమ వార్త.

గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరై పనులు ప్రారంభించిన అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం ఆగిపోయిన రాప్తాడు ఫోర్ లైన్ రైల్వే బ్రిడ్జిని కేవలం 8నెలలలోపే పూర్తి చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత కొన్ని ఏళ్లుగా లక్షలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులను ఇబ్బంది పెడుతున్న రాప్తాడు ఫోర్ లైన్ రైల్వే బ్రిడ్జి ఎట్టకేలకు పూర్తైంది. ఆదివారం బ్రిడ్జి ప్రారంభోత్సవం ఆట్టహాసంగా సాగింది. ముందుగా బ్రిడ్జిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆతర్వాత భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు నడుమ పూజలు నిర్వహించి బ్రిడ్జిని ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. ఒక పండుగ వాతావరణంలో - మిగతా3లో

## గుర్తుండి పోయేలా... గుత్తి కోట ఆదరహో...!!


....కనులవిందుగా గుత్తి కోట ఉత్సవాలు... పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

.... జబర్దస్త్ టీం రైజింగ్ రాజు, శాంతి కుమార్ ఆధ్వర్యంలో మిమిక్రీ.





గుత్తి మార్చి 15 సీమ వార్త.





గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు ఘనంగా జరుగుతున్న గుత్తి కోట ఉత్సవాలు - 2026.కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా అనంతపురం శ్రీ నృత్య కళానిలయం గురు ఎస్ఎంటి సంధ్యమూర్తి టీం వారి శివపాదం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం జబర్దస్త్ డా.శాంతికుమార్, రైజింగ్ రాజు మిమిక్రి నవ్వులు పూయించి అందరిచేత చప్పట్లు కొట్టించారు. అనంతపురం శ్రీ నృత్య కళానిలయం గురు ఎస్ఎంటి సంధ్యమూర్తి టీం వారి రాయలసీమ ఫోక్ డ్యాన్స్ విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్బి.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, డిఆర్డీఏ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, డిఎస్డిఓ మంజుల, ఆర్కియాలజీ ఎడి స్వామినాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమాదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# .వేసవి దాహానికి "పచ్చ"ని నీళ్లు.

... చలివెంద్రాన్ని ప్రారంభించిన... నారా లోకేష్ యువదళం వ్యవస్థాపకులు పచ్చా అశోక్.

.... హాజరైన మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్.

.....గోరంట్లలో లోకేష్ యువదళం పేరు తో
....గోరంట్ల బస్ స్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు





**గోరంట్ల మార్చి 15 సీమ వార్త :** వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు సత్యసాయి జిల్లా గోరంట్లలో లోకేష్ యువదళం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది.ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, స్థానిక ప్రజలు మరియు కార్మికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచారు. వేసవి కాలంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లోకేష్ యువదళం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, లోకేష్ యువదళం అధ్యక్షుడు పచ్చా అశోక్,టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ గోరంట్ల మేజర్ సర్పంచ్ సరోజ నాగే నాయక్ , సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,శ్రీమతి నిమ్మల విద్యాధరణి,కసిరెడ్డి పల్లిరాజా రెడ్డి ,మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు అనుమోలు హరి, మాజీ సర్పంచ్ పట్టాభి రామయ్య, రంగప్ప,కృష్ణమూర్తి యాదవ్ నరసింహాప్ప,వృషభ దేవుడు, ప్రతాప్ నాయుడు, బాలకృష్ణ నాయుడు, చాంద్ బాష.శ్రీశైలం శ్రీనివాసులు, అది,నరేంద్ర రాయల్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువతే వికసిత భారత్ నిర్మాణానికి సారధి.

...... త్రిపుర గవర్నర్ యన్.ఇంద్రసేనారెడ్డిలి.

....ఘనంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ముగింపు వేడుకలు.






**అనంతపురం మార్చి 15 సీమ వార్త:** త్రిపుర రాష్ట్రంలోని అగర్తల నందు గవర్నర్ నివాసమైన రాజభవన్ నందు కేంద్ర క్రీడా మరియు యువజన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ -త్రిపుర ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ముగింపులో భాగంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి ని మర్యాద అపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ మై భారత్ బృందం . ప్రత్యేకంగా అభినందించిన మై భారత్ అనంతపురం శాఖ సభ్యులను అలాగే గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని జ్ఞాపకం అందుకోవడం జరిగింది. గత ఐదు రోజులుగా త్రిపుర రాష్ట్రంలో మై భారత్ ఆంధ్ర ప్రదేశ్ టీం లీడర్ సుంకర రమేష్ మరియు వారి బృందం ఈ ఐదు రోజులలో ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక ఆచార వ్యవహారాలు ,భాష ,సంస్కృతి విద్యా వ్యవస్థ, క్రీడలు మరియు ప్రాంతీయ వ్యవహారాలను పరిశీలించి అవగాహన చేసుకోవడం జరిగింది. అలాగే త్రిపుర రాష్ట్రం నుంచి యువత ఆంధ్రప్రదేశ్ కు వెళ్లడం జరిగిందనీ, అక్కడ యువతకు ఆంధ్రప్రదేశ్ యొక్క స్థానిక పరిస్థితి, వాతావరణ , ప్రజల స్థితిగతులను వారు కూడా తిరిగి తెలుసుకోవడం జరుగుతుంది. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ మరియు కేంద్ర క్రీడా మరియు యువజన మంత్రిత్వ శాఖ మాత్యులు శ్రీ మన్షక్ మాండివియ వికసిత భారత్ లో భాగంగా ఈ ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని యువతను పరస్పర రాష్ట్రాలకు సందర్శన గావించి రాష్ట్రాలలో వారి భాష, సంస్కృతి , వ్యవసాయ పద్ధతులు,విద్య వ్యవస్థపై, ఆట పాటలు, స్థానిక ప్రజల ప్రాంతీయ తత్వంపై అవగాహన కల్పించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహత పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ త్రిపుర జిల్లా ఇన్చార్జ్ అజిత్ కుమార్, మై భారత్ అనంతపురం శాఖ సభ్యులు బి అంబరీష్, ప్రవీణ్ నాయక్, ఎల్ శేషాద్రి, హెచ్. గోకుల్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు:

హాస్య కళాకారుడు ప్రాణేశ్ చే ప్రారంభం



బళ్లారి, మార్చి 15 సీమవార్త: నగరంలోని 'రాక్ గార్డెన్'లో ఆదివారం నాడు శ్రీ మాతృ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ హాస్య నటుడు ప్రణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి కాలంలో మొబైల్ ఫోన్ల వినియోగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం కంటే, పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం వృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మాతృ మహిళా మండలి అధ్యక్షురాలు పుష్పలత చంద్రశేఖర్ మాట్లాడుతూ, తమ మండలి స్థాపించినప్పటి నుండి మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మహిళలకు సహాయపడే కార్యక్రమాలను తాము నిరంతరం కొనసాగిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డా.అనురాధ, హాస్య నటుడు బసవరాజ్ మహామణి, పోల పద్మావతి, ఎల్లన గౌడ, సునీత, కుసుమ, హేమ, దేవి, లక్ష్మి, మెముదా తదితర మాతృ మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని కోమలిక, కీర్తి నిర్వహించారు. చంద్రిక చంద్రకాంత్ సభకు స్వాగతం పలికారు. చారులత వందన సమర్పణ చేశారు. 'గురు డ్యాన్స్ అకాడమీ' ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన జరిగింది; ప్రసీద, హిందు మరియు ద్రాక్షాయిణి ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు.
ప్రతి ఏటా మాదిరిగానే, ఈ సంవత్సరం కూడా సామాజిక కార్యకర్తలు రత్నమ్మ , నీలమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరలో, నృత్యం, ఆటలు మరియు ఫ్యాషన్ షో పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు పంపిణీ చేశారు.

## సాయి కాలేశ్వర్ 14వ వర్ధంతి వేడుకలు.



**పెనుకొండ మార్చి 15 సీమవార్త:** పట్టణంలోని శివసాయి మందిరంలో ఆదివారం శ్రీ సాయి కాలేశ్వర్ 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయమే శివసాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిల్పాఅనుపాటి మాట్లాడుతూ స్వామి వారు పెనుకొండ కు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు.మేము కూడ నిరంతం స్వామి చేసినట్లే స్వామి బాటలోనే నడుస్తామని పేర్కొన్నారు.అనంతరం నవ్యశ్రీ ఉచిత కంటి ఆసుపత్రి లో ఆపరేషన్లు నిర్వహించిన 85 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు.షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సిబ్బందికి వస్త్రదానం చేశారు. అనంతరం అన్నదానం గావించారు. కార్యక్రమంలో మదన్ రెడ్డి,వివిధ దేశాల నుండి వచ్చిన స్వామి భక్తులు,షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## జాతీయ లోక్ అదాలత్ లో 282 కేసులు పరిష్కారం.

సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు.



**ధర్మవరం మార్చి 15, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని ధర్మవరం కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 282 కేసులను పరిష్కారం చేయడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జాతీయ లోక్ అదాలత్ లో రెండు బెంచ్ లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ అదాలత్ జరిగిందని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పలు కేసుల వివరాలను తెలుపుతూ, గొడవల కేసులు 77, సారాయి కేసులు 49 (రూ .2,96,681 రూపాయలు), చెక్ బౌన్స్ కేసులు 6(రూ.4,57,000), భరణం కేసులు రెండు (20,000 రూపాయలు), ఇసుక కేసులు 4(పదివేల రూపాయలు) భార్యాభర్తల రాజి కేసు 01, ఈపీలు 2 కేసులు (62 లక్షల రూపాయలు), బ్యాంకు రుణాల కేసులు 10(రూ.8,92,270), సివిల్ కేసులు 01 (రూ.1,82,00,000) పెట్టి కేసులు 130 (రూ.4,71,640) మొత్తము 282 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలతో తుది తీర్పు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదాలత్ కమిటీ సభ్యులు బాలసుందరి భార్గవి శంకరయ్య , శివకుమార్ ,సీనియర్, జూనియర్, న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 10 పోలీస్ స్టేషన్లో సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కూటమి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీకి తరలిరండి



**అమరాపురం మార్చి 15 సీమవార్త:** మడకశిర పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలపై, హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సును సోమవారం సాయంత్రం 03.30 గంటలకు మడకశిర పట్టణంలో నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజ్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సత్యసాయిజిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్., ప్రముఖ సినీ స్టార్ హీరో విష్ణు, ప్రముఖ సినిమా హీరోయిన్ కుమారి.అనన్య నాగళ్ల, ప్రముఖ సినీ నటులు కారుమంచి రఘు హాజరుకానున్నారు. ఇందులో భాగంగా హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీని (బైక్ ర్యాలీ) మధ్యాహ్నం 3.00 గంటలకు మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి మహాత్మా జ్యోతిబాపూలే సర్కిల్ (అమరాపురం బస్టాండ్) వరకు నిర్వహించి అనంతరం అక్కడే అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా యువకులు, విద్యార్థులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీకి ద్విచక్రవాహనంతో పాటు హెల్మెట్ ను ధరించి రేపు మధ్యాహ్నం 03.00 గంటలకు మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కు చేరుకోవాలని కావున అమరాపురం మండల కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు.

## కొబ్బరి బోండాలను దొంగిలించిన యువకులు



**సోమందేపల్లి మార్చి 15 సీమ వార్త :** మండల కేంద్రంలోని హిందూపురం కు వెళ్లే రహదారి పై ( కృష్ణారెడ్డి కాంప్లెక్స్ ) కొబ్బరి బోండాలను గుర్తు తెలియని యువకులు శనివారం రాత్రి 12 గంటల సమయంలో దొంగిలించారు. ఫయాజ్ అనే వ్యక్తి కొబ్బరి బోండాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. రాత్రి 180 కొబ్బరి బోండాలను ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి దొంగిలించినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఉదయం వ్యాపారస్తుడు దుకాణం వద్దకు వెళ్లి చూడగా కొబ్బరి బోండాలు చోరీ అయినట్లు గుర్తించాడు. దొంగతనం జరగడంతో ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోతున్నాడు. ఇటీవల మండలంలో దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పోలీసులు ఇప్పటికైనా దొంగతనాలు అరికట్టాలని ప్రజలు, వ్యాపారస్థులు కోరుతున్నారు.

## రోడ్డు భద్రతపై వాహన దారులకు అవగాహన

- ప్రతి వాహన దారుడు రోడ్డు నిబంధనలు పాటించాలి..సిఐ



**లేపాక్షి సీమ వార్త :** లేపాక్షి మండలంలోని చోళసముద్రం టోల్ ప్లాజా వద్ద ఆదివారం వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై హిందూ పురం రూరల్ సిఐ జనార్ధన్ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐ జనార్ధన్ వాహన దారులకు ట్రాఫిక్ నియమాలను తప్ప నిసరిగా పాటించడం, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించి వాహనాలు నడపకూ డదని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగిం చకూడదని సీఐ సూచించారు. అలాగే ప్రయాణ సమయంలో డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ వంటి వాహన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. తమ భద్రతతో పాటు ఇత రుల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆదే శించారు. ఈ అవగా హన కార్యక్రమం హిందూపురం రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్ , పోలీస్ సిబ్బంది , వాహనదారులు పాల్గొన్నారు.

## కొబ్బరి బోండాలను దొంగిలించిన యువకులు

**సోమందేపల్లి మార్చి 15 సీమ వార్త :**మండల కేంద్రంలోని హిందూపురం కు వెళ్లే రహదారి పై ( కృష్ణారెడ్డి కాంప్లెక్స్ ) కొబ్బరి బోండాలను గుర్తు తెలియని యువకులు శనివారం రాత్రి 12 గంటల సమయంలో దొంగిలించారు. ఫయాజ్ అనే వ్యక్తి కొబ్బరి బోండాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. రాత్రి 180 కొబ్బరి బోండాలను ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి దొంగిలించినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఉదయం వ్యాపారస్తుడు దుకాణం వద్దకు వెళ్లి చూడగా కొబ్బరి బోండాలు చోరీ అయినట్లు గుర్తించాడు. దొంగతనం జరగడంతో ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోతున్నాడు. ఇటీవల మండలంలో దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పోలీసులు ఇప్పటికైనా దొంగతనాలు అరికట్టాలని ప్రజలు, వ్యాపారస్థులు కోరుతున్నారు.



## అంబేద్కర్ విగ్రహ భూమి పూజ

....హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర మార్చి 15 సీమ వార్త :**మండల పరిధిలోని వైబి హళ్ళి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా శీలం విష్ణువర్ధన్ ఎంపిక.



**ధర్మవరం మార్చి 15, సీమ వార్త;** ధర్మవరం పట్టణం వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా వైయస్సార్ పి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా శీలం విష్ణువర్ధన్ మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క సమస్యలపై నిరంతరం పోరాడుతాం అని తెలిపారు. వచ్చే 2029 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని, వైయస్సార్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిచేలా సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వైయస్సార్ సిపి విద్యార్థి అధ్యక్షులుగా ఎంపిక పట్ల విష్ణువర్ధన్ కేతిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి



**మడకశిర మార్చి 15 సీమ వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి విద్యార్థులు విద్యార్థినీలు సరైన సమయంలో మీ సెంటర్లకు హాల్ టికెట్, పెన్ను, అట్ట తీసుకొని వెళ్లి ఎలాంటి భయానికి లోను అవకుండా ఆయా సబ్జెక్టులను బాగా రాసి మంచి మార్కులు సాధించాలని మరియు ఆ దేవుడి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని మీకు అంతా మంచిని జరగాలని ప్రార్థిస్తున్నాను

## పట్టణంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్..

**– టూ టౌన్ సీఐ రెడ్డప్ప.**



**ధర్మవరం మార్చి 15, వార్త ;** ధర్మవరం పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్లో టూ టౌన్ సీఐ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రౌడీలతో వారు మాట్లాడుతూ, ఎవరైనా సంఘ వ్యతిరేక పనులు చేసినా, గ్యాంబ్లింగ్, మట్కా లాంటి అసాంఘిక నేరాలకు పాల్పడిన, దౌర్జన్యాలు చేసిన, కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు. చట్ట పరిధిలో మీరందరూ జీవించేలా తమ యొక్క అలవాట్లను మార్చుకొని మంచి మార్గంలో వెళ్లాలని, మీ కుటుంబ సభ్యులతో హాయిగా జీవిస్తూ సమాజంలో మీరు గౌరవ మర్యాదలతో జీవించాలని, అట్లా లేకుండా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు మడకశిరకు తరలిరండి



**అమరాపురం మార్చి 15 సీమవార్త:** మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలపై, హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సును సోమవారం సాయంత్రం 03.30 గంటలకు మడకశిర పట్టణంలో నిర్వహించనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్లు అగ్రహారం నవీన్, హేమావతి కృష్ణమూర్తి మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సత్యసాయిజిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్., ప్రముఖ సినీ స్టార్ హీరో విష్ణు, ప్రముఖ సినిమా హీరోయిన్ కుమారి.అనన్య నాగళ్ల, ప్రముఖ సినీ నటులు కారుమంచి రఘు హాజరుకానున్నారు. ఇందులో భాగంగా హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీని (బైక్ ర్యాలీ) మధ్యాహ్నం 3.00 గంటలకు మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి మహాత్మా జ్యోతిబాపూలే సర్కిల్ (అమరాపురం బస్టాండ్) వరకు నిర్వహించి అనంతరం అక్కడే అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా యువకులు, విద్యార్థులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీకి ద్విచక్రవాహనంతో పాటు హెల్మెట్ ను ధరించి రేపు మధ్యాహ్నం 03.00 గంటలకు మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కు చేరుకోవాలని

కావున అమరాపురం మండల కూటమి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికోరారు.

## రైతు సంఘం అధ్యక్షుడు కన్నుమూత....



**గాండ్లపెంట, మర్చి 15 సీమవార్త...** సిపిఎం పార్టీ మండల రైతు సంఘం అధ్యక్షుడు బిజినాల ఖాదరభాష (72) ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. మండలంలోని కటకం వారి పల్లికి చెందిన ఖాదర్ భాషా క్యాన్సర్ వ్యాధితో గత యేడాదికాలంగా బాధపడుతున్నారు. ప్రస్తుతం ఖాదర భాష ఆరోగ్యం విషమించడంతో తన స్వగృహంలో మధ్యాహ్నం మూడు గంటలకు తుది శ్వాస విడిచారు. మృతుడి భౌతికకాయాన్ని సిపిఎం మండల కార్యదర్శి కేకే రాజారెడ్డి, తదితరులు సందర్శించారు. అనంతరం మృతుడి భౌతికయానికి నివాళులర్పించారు. మృతుడు కాదరభాష గత 15 సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో సభ్యత్వం పొంది ప్రజల పక్షాన పార్టీ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేశాడు

## ప్రత్యక్ష అనుసంధానం కోసమే...

# రైతులతో మీకోసం వారోత్సవాలు.

**.... రైతు పంచ సూత్రాలు పాటిస్తే వ్యవసాయం లాభదాయకం.**

**.... ఈనెల 16 నుంచి రైతు సేవా కేంద్రాలలో కార్యక్రమాలు... వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్.**

**గోరంట్ల మార్చి 15 సీమ వార్త:** ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రతి రైతులతో ప్రత్యక్ష అనుసంధానం ఏర్పరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న రైతన్న మీకోసం వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శంకరనాయక్. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతూ ఉందన్నారు.ఇందులో భాగంగానే గోరంట్ల మండలం లో రైతన్న మీకోసం కార్యక్రమం ఈనెల, 16,17,18,23,24,25 తేదీలలో అన్ని రైతు సేవ కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య ఉద్దేశం–ఈ కార్యక్రమం ద్వారా రైతుల సంక్షేమం కోసం నిర్వహించబడుతున్న పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరువగా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయము అనుబంధ శాఖల నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు అనుసరిస్తున్న పంచ సూత్రాలు లపై క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు,సాంకేతిక వ్యవసాయ వినియోగం, ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణ, రైతులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.ఈ పంచ సూత్రాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ముఖ్య ఉద్దేశంలో భాగంగా రైతు సేవా సిబ్బంది, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్,వెటర్నరీ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్, విలేజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్, పిఏసిఎస్ ,ప్రోగ్రెస్ ఫార్మర్,ఏపీ సీఎం ఎఫ్ స్టాఫ్ తదితరులు గ్రామాలలో ఒక టీం గా నిర్వహించుకుని పైన తెలుపబడిన తేదీలలో ప్రతి ఇంటికి చేరి సీఎం గారి



సందేశాన్ని వినిపించి వారికి సంక్షేమ పథకాల గురించి వివరించి ఏపీ ఎయిమ్స్ యాప్ నందు ఫోటోలు అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఈ కార్యక్రమం నందు మండల స్థాయి అధికారులు మరియు గ్రామస్థాయి అధికారులు గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనవచ్చున్నారు.

# పునీత్ రాజ్‌కుమార్ జయంతి వేడుకలు.

**....కర్ణాటక రక్షణ వేదిక చే రక్తదానం.**





**బళ్లారి, మార్చి 15 సీమ వార్త:** దివంగత కన్నడ సినీ నటుడు పునీత్ రాజ్‌కుమార్ 51వ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఇక్కడి అనంతపురం రోడ్డులోని జనతా నగర్‌లో ఘనంగా నిర్వహించారు. 'కర్ణాటక రక్షణ వేదిక – కావలుపడే 'ముగులునగే ఫౌండేషన్' సంయుక్త ఆధ్వర్యంలో ఒక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ రక్తదాన శిబిరంలో మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. సురేష్, దేశానికి నటుడు పునీత్ రాజ్‌కుమార్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా, ఆయన 51వ జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని దానాల కంటే రక్తదానం అత్యంత గొప్పదని పేర్కొన్న ఆయన, ఆరోగ్యంగా ఉన్న యువత ప్రతి మూడు నుండి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హెచ్.ఎస్. నరసింహరాజు, అశోక్ బడిగర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు వి.ఎస్. సాగర్ అప్పు, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, నగర యువజన విభాగం అధ్యక్షుడు సమీద్ అలీ, యువజన నాయకుడు అనిల్ వాల్మీకి, నగర యువజన విభాగం ఉపాధ్యక్షుడు షేకుతో పాటు జనతా నగర్ నివాసులు లోకేష్, ముబారక్, రవి, వీరేష్, మనోజ్, అరవింద్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 36 మంది యువకులు రక్తదానం చేశారు.

# కర్చేడు ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మరియు వీడ్కోలు వేడుక

**బళ్లారి, మార్చి 15 సీమ వార్త:** తాలూకాలోని కర్చేడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల 8వ తరగతి విద్యార్థుల వార్షికోత్సవం, వీడ్కోలు వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. కార్యక్రమంలో, ఉపాధ్యాయుడు పరశురామ్ 2025-26 సంవత్సరానికి పాఠశాల విద్యార్థుల విద్యా నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలోనే కన్నడ, ఆంగ్ల భాషలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా, గ్రామానికి చెందిన ఒక తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో తన బిడ్డను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించడానికి టి.సి. కోసం అడిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సమయంలో, తల్లిదండ్రుల దృష్టిని ఆకర్షించిన సంఘటన ఏమిటంటే, ప్రైవేట్ పాఠశాలల కంటే మా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తామని వారు నమ్మడం మరియు ఆ పిల్లవాడిని పాఠశాలలో కొనసాగించేలా చేసిన సంఘటన దృష్టిని ఆకర్షించింది.

ఉపాధ్యాయుడు ప్రదీప్ మాట్లాడుతూ, మా పాఠశాలలో నాణ్యమైన విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది, తదనుగుణంగా, వచ్చే విద్యా సంవత్సరం నుండి, మా పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి పిల్లలకు కన్నడ మరియు ఆంగ్లంలో బోధన జరుగుతుంది, కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను పెద్ద సంఖ్యలో పాఠశాలల్లో చేర్పించాలి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక రక్షణ వేదిక బళ్లారి గ్రామీణ శాసనసభ అధ్యక్షుడు బాణాపూర్ పోంపనగౌడ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో చదువుతున్నారని అన్నారు. వారికి



నాణ్యమైన విద్యను అందించడం మరియు వారిని ఉన్నత తరగతి వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని ఆయన అన్నారు. ఉపాధ్యాయుడు ప్రదీప్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలిజబెత్, ఎస్ డి ఎం సి అధ్యక్షుడు బెనకల్ గంగాధర్, ముఖ్య అతిథులు గోనల్ మల్లికార్జున, మురాణి తిప్పేస్వామి, ఉల్లి ఎర్రిగౌడ, దస్తగిరి సాహెబ్ మరియు అతిథి ఉపాధ్యాయులు మైథిలి మరియు కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న అమరాపురం ముస్లిం సోదరులు



**అమరాపురం మార్చి 15 సీమవార్త**

అమరా పురం మండల కేంద్రానికి చెందిన ముస్లిం దేశం పార్టీ నాయకులు మడకశిరలో ఎమ్మెల్యే రంజాన్ పండుగ సందర్భంగా భాగంగా మడకశిర నియోజకవర్గంలో ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. మత సామరస్యానికి తానే స్వయంగా విందు భోజనాన్ని వడ్డించారు. సందర్భంగా ముస్లిం నాయకులు వారు మాట్లాడుతూ గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇఫ్తార్ విందు పాటు చేసినటువంటి దాఖలాలు లేదని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కొనియాడుతూ వారు హర్షం వ్యక్తం చేశారు. అమరాపురం ముస్లిం మత పెద్దలు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుని పూల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ,ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్ ఇదాయత్తుల, నజీర్ సబ్, వజీర్ సాబ్, దూద్ పీర్, ఆటోమొబైల్ దాదా పీర్, చికెన్ బుడెన్ సబ్, బాబా బుడెన్ మరియు ముస్లిం యువకులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## బోరు మోటర్ స్టార్టర్, విద్యుత్ వైరు చోరీ.



**పుట్టపర్తి మార్చి 15 సీమ వార్త:** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి పెద్ద తాండా గ్రామానికి చెందిన తిరుపాల్ నాయక్ , తన వ్యవసాయ పొలంలో బోరు కమర్చిన స్టార్టర్, సర్వీస్ వైరును ఆదివారం దొంగలించినట్లు బాధితుడు వాపోయారు. ఇదే విషయాన్ని పుట్టపర్తి రూరల్ పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో సైతం ఇదే మోటార్కు సంబంధించిన సర్వీస్ వైర్లను కోసుకొని వెళ్ళినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ భూమిలో 6 బోర్లు కలవనీ. 6 నెలల మునుపు భోర్లకు సంబందించిన కేబుల్స్ అన్నింటినీ కట్ చేసుకుని (దొంగలించుకుని) వెళ్లారని అదే రీతిలో ఇప్పుడు 13వ తేదీన బొప్పాయి మొక్కలు నాటానని ఈ తరుణంలో దొంగలిస్తే నీరు అందక పంట నాశనం అవుతుందని, భావించిన దుండగులు ఆ పని చేసినట్లు తెలిపారు. దొంగలను గుర్తించడానికి , టెక్నాలజీని ఉపయోగించి నిన్న 14-03-2026 తేది రాత్రి బోరుకు సంబందించిన స్టార్టర్ పెట్టెను దొంగాలించ డానికి వచ్చిన దొంగలను గుర్తించవచ్చునని ఆయన పోలీసులు కోరారు. అంతేకాక నా పొలంలో వున్న కొబ్బరి చెట్లలో ని కొబ్బరి కాయలను సైతం దొంగలిస్తున్నారనీ. బొప్పాయి మొక్కలను నాటిన రోజే నామీద కక్షపూరితంగా దొంగతనానికి పాల్పడి నట్లు అనుమానం వ్యక్తం అవుతుందని ,కావున దొంగతనం జరిగిన ప్రాంతంలో సాయంత్రం 7.00 నుండి ఉదయం 5.00 సమయం మధ్యలో ఈ పరిసర ప్రాంతాల్లో ఎవరెవరు సంచరించారు టెక్నాలజీని ఉపయోగించి తెలియజేయాలని కోరారు. ఆ ప్రాంతంలో దొంగతనం చేసిన వారి ఫోన్ నెంబర్లను ట్రేస్ అవుట్ , ఫింగర్ ప్రింట్ లను పరిశీలించి నాకు న్యాయం చేయాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులు పరిష్కారం

**- 11,406 కేసులు పరిష్కారం, రూ. 37.86 కోట్ల పరిహారం వసూలు**





**బళ్లారి, మార్చి 15సీమ వార్త:** శనివారం నాడు బళ్లారి మరియు విజయనగర జిల్లాలతో కలిపి మొత్తం 32 న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ సజావుగా నిర్వహించబడింది, ఇందులో వివిధ రకాల వ్యాజ్యాలు పరిష్కరించబడ్డాయి. ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి కె.జి. శాంతి, కేసుల పరిష్కార ప్రక్రియలో స్వయంగా, చురుకుగా పాల్గొన్నారు. నగరంలోని తాలూరు రోడ్డులో ఉన్న జిల్లా న్యాయస్థాన సముదాయంలోని అన్ని కోర్టుల్లో జరిగిన లోక్ అదాలత్‌లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలు తమ వివాదాలను పరస్పర మధ్యవర్తిత్వం మరియు సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకుని, మెరుగైన జీవితాన్ని గడపడానికి ఈ లోక్ అదాలత్ ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. త్వరిత న్యాయం కోసం కక్షిదారులు చొరవ తీసుకుని, "జాతీయ లోక్ అదాలత్"లో పాల్గొంటే, పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని, సామరస్యంతో జీవించవచ్చని ఆమె తెలిపారు. న్యాయస్థానానికి చేరకముందే పరిష్కరించదగిన కేసులను మధ్యవర్తిత్వం కోసం స్వీకరించారు; వీటికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. రాబోయే రోజుల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో సహా వివిధ విభాగాల సహకారంతో, న్యాయస్థానానికి చేరకముందే పరిష్కరించదగిన కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు.

లోక్ అదాలత్ పరిష్కృతం కాబడిన కేసుల వివరాలు:

పరిష్కరించబడిన మొత్తం పెండింగ్ కేసుల సంఖ్య: 11,406 కేసులు.

వసూలు చేసిన పరిహారం మొత్తం: రూ. 37,86,70,940.

పరిష్కరించబడిన న్యాయస్థానానికి చేరకముందు కేసుల సంఖ్య: 6,47,139.

వసూలు చేసిన పరిహారం మొత్తం: రూ. 127,58,84,012.

**పరిష్కరించబడిన కేసులు:**

న్యాయస్థానంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 17,590 కేసులను రాజీ కుదిర్చేందుకు గుర్తించారు. వీటిలో 11,406 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి.

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం నాడు బళ్లారి జిల్లాలో మొత్తం 27 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. వివాదాలను పరిష్కరించడానికి మరియు సమాజంలో పరస్పర నమ్మకాన్ని పెంపొందించడానికి లోక్ అదాలత్‌లు అత్యంత సమర్థవంతమైన సాధనాలుగా పనిచేస్తాయి.

అన్ని భాగస్వాముల సహకారం:

ఈ అదాలత్ విజయానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, వివిధ శాఖ అధికారులు మరియు భీమా కంపెనీలు వంటి అన్ని భాగస్వాముల సహకారం కారణమని ఆమె వెల్లడించారు.

వివాదాలను త్వరగా మరియు సమర్థవంతంగా పరిష్కరించడంలో లోక్ అదాలత్‌లు ఎంత విజయవంతమయ్యాయో చూపిస్తుంది. ఇది న్యాయవ్యవస్థపై ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు సమాజంలో సామరస్యపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తుంది.

ఈ జాతీయ లోక్ అదాలత్ విజయానికి దోహదపడిన వారందరినీ ఆమె అభినందించారు.

ఇదే సమయంలో, మధ్యవర్తిత్వం ద్వారా వివిధ వివాదాలను పరిష్కరించిన కుటుంబాలను ఆమె అభినందించారు.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్.ఎన్. హోసమానేతో పాటు వివిధ కోర్టుల న్యాయమూర్తులు మరియు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీరుగంటి ఇంట..వీరాంజనేయునికి నీరాజనం.

**....ఘనంగా జరిగిన సహకార చైర్మన్ పుట్టినరోజు వేడుకలు.**

**....కూటమి నేతలు, కుటుంబ సభ్యులు, సహకార సోసైటీ సిబ్బంది నడుమ వైభోవంగా ఘనంగా సన్మానం.**







**రొద్దం మార్చి 14(సీమవార్త):** మండల కేంద్రములోని రొద్దం సహకార సోసైటీ అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు పుట్టినరోజు వేడుకలు తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో పార్టీనేతలు మరియు సహకార సోసైటీ లో సిబ్బంది మరియు తన నివాసములో కుటుంబ సభ్యులు నడుమ ఆదివారం ఘనంగా జరిగాయి. కేకులు కోసి ఒక్కొక్కరు తినిపించారు.అలాగే పూల మాలలు వేసి సాలువాలు తో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా దీవెనలు ప్రసాధించారు. ఆయురారోగ్య ములతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఫోన్ ధ్వారా శుభాకాంక్షలు తెలిపినట్లు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ యమ్. నరహరి తెలిపారు. ఈ సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి రొద్దం సహకార సోసైటీ అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు ధన్యవాదములు తెలిపారు. అందులో భాగంగా వీరంజి తన నివాసములో తల్లి దీవెనలు తీసుకొన్నారు. అలాగేరొద్దం పెద్ద ఆంజనేయ స్వామీ దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి మొత్తం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నట్లు వీరాంజి నేయులు తమ్ముడు రామ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కూటమి నేతలు, సహకార సోసైటీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, మరియు స్నేహితులు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పండుగ పూట....ముస్లిం నోటి ముద్ద లాగిన వ్యక్తి జగన్


**....తాను మంత్రిగా ఉన్న సమయంలోనే రంజాన్ తోఫా ఇచ్చాం**

**...రంజాన్ తోఫా పంపిణీ, ఇఫ్తార్ విందు సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**....పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున రంజాన్ తోఫా పంపిణీ**





**ఆత్మకూరు మార్చి 15 సీమ వార్త:** ముస్లిం సోదరులు అతి పెద్ద పండుగగా జరుపుకునే రంజాన్ రోజు వారి నోటి వద్ద ముద్ద లాగిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆమె రంజాన్ తోఫా పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు మండల కేంద్రంలోని కనకదాస కళ్యాణమండపంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మైనార్టీ నాయకులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సుమారు 200 కుటుంబాలకు, 8రకాల వస్తువులతో రంజాన్ తోఫా అందజేశారు. అనంతరం స్థానికంగా ఉన్న రెండు మసీదుల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతకు స్థానిక మైనార్టీ నాయకులు, మతపెద్దలు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ఆ తర్వాత ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా వారికి భోజనం వడ్డించారు. ఉదయం రాప్తాడు మండలం చిన్మయనగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాష అతని మిత్రుల ఆధ్వర్యంలో అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. 2వందల ముస్లిం కుటుంబాలకు 6రకాల వస్తువులతో కూడిన రంజాన్ తోఫా కిట్ ను సునీత అందజేశారు. రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన మైనార్టీ నాయకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని అన్నారు. తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే రంజాన్ తోఫాను ప్రారంభించామన్నారు. అప్పుడు ఆ కానుక అందిస్తున్నప్పుడు ముస్లింల కళ్లలో ఆనందం చూశామన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని రద్దు చేసినప్పుడు ముస్లిం సోదరులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక మళ్లీ మైనార్టీల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. మరోసారి రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించేలా ప్రణాళికలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆత్మకూరు మండలం కేంద్రంలోని మసీదుల్లో సమస్యల పరిష్కారం కూడా చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో తాగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని ప్రతి ఇంటికి కొళాయి వస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు....

## నేరాలపై ఫ్లెక్సీ ల రూపంలో ప్రజలకు అవగాహన.




**పుట్టపర్తి మార్చి 15 సీమ వార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ వాడకం పై ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ గ్రామసభలో గ్రామ ప్రజలకు ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, అక్రమ కార్యకలాపాలు, శాంతి భద్రతలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులతో ప్రజలు సమన్వయంతో పనిచేయడం ఎంత ముఖ్యమో, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.నేరాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో సంబంధించిన నివారణ చర్యలపై కూడా స్పష్టంగా అవగాహన కల్పించారు.ప్రజలకు మరింత సులభంగా అర్థమయ్యే విధంగా మరియు దీర్ఘకాలిక ప్రభావం కోసం, నేరాలపై అవగాహన సందేశాలు , జాగ్రత్తల సూచనలతో కూడిన ఫ్లెక్సీల రూపంలో బ్యానర్‌ను గ్రామసభ నిర్వహించి ప్రజలకు వివరించారు. గ్రామసభ ముగిసిన అనంతరం, ఆ ఫ్లెక్స్ బ్యానర్‌ను గ్రామంలో ప్రముఖ ప్రదేశంలో ఏర్పాటు చేసి, ప్రజలు తరచుగా చూసి ఆ సూచనలను పాటించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో నేరాలపై అవగాహన పెంచడంతో పాటు, పోలీస్--ప్రజల మధ్య విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా గుడి నూతన కమిటీ ఏర్పాటు.

**షిరిడి సాయిబాబా గుడి అధ్యక్షులు బంధనాథం సూర్య ప్రకాష్.**



**ధర్మవరం మార్చి 15, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలో సాయి నగర్ లో వెలసిన షిర్డీ సాయిబాబా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అధ్యక్షులు బంధనాదం సూర్య ప్రకాష్ తెలిపారు . పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో వెలసిన బాబా గుడిలో నూతన కమిటీ ఏర్పాటు నిర్వహించారు. ఈ నూతన కమిటీ ఏర్పాటులో అధ్యక్షులుగా బంధనాదం సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులుగా టి. రాంప్రసాద్, కోశాధికారిగా డి. శ్రీనివాసులు, కార్యదర్శిగా లింగం కృష్ణమూర్తి,సహకార్యాదర్శిగా పూజారి రామాంజనేయులు ఎంపిక చేశారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి మరింత కృషిచేసి మంచి గుర్తింపు తెస్తామని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కమిటీ మార్చి 2026 నుంచి 2028 మార్చి వరకు కొనసాగుతుందని తెలిపారు. సమిష్టి కృషితో ఆలయ అభివృద్ధి జరుగుతుందని గత కమిటీ వారి సహకారంతో మరింత అభివృద్ధి బాటలో నడుపుతామని తెలిపారు. తదుపరి పాత సభ్యులకు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిటీ వారిని కూడా పాత కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరనారాయణ, టి సి. నారాయణరెడ్డి, సూర్యనారాయణ, జి. సి. నాయుడు, రామలింగయ్య, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం





**టి సుండుపల్లె, మార్చి 15 సీమ వార్త** :మండల పరిధిలోని రాయవరం క్రాస్ వద్ద గత రాత్రి అందిన సమాచారం మేరకు అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. అన్నమయ్య డీఎఫ్ఓ ఆదేశాలు, మదనపల్లి సబ్ డీఎఫ్ఓ సూచనల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు రేంజ్ అధికారి వై సి రెడ్డి తెలిపారు. తనిఖీల సమయంలో ఒక ఇన్నోవా వాహనం ఆగకుండా వెళ్లిపోవడంతో గుండ్లపల్లి సమీపంలోని గొల్లపల్లి చెరువు వద్ద వాహనాన్ని ఆపి పరిశీలించారు. అందులో 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వాటి మొత్తం బరువు సుమారు 612 కిలోలుగా ఉన్నట్లు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ రేంజ్ అధికారి రమేష్ బాబు, ఫారెస్ట్ బీట్ అధికారి అంజనా స్వాతి, ముదుంపాడు బీట్ అధికారి వెంకటేశ్వర్లు, రాయవరం బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లెళ్లమంద కనుమ సమీపంలో మరిన్ని 10 ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## అభ్యాసకులకు ఫైనల్ పరీక్షలు ....



.పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు.

**గాండ్లపెంట, మర్చి 15 సీమవార్త...:** మండల వ్యాప్తంగా అక్షరాంధ్ర కేంద్రాల్లో ఆదివారం అభ్యాసకులకు అధికారులు ఫైనల్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 191 అక్షరాంధ్ర కేంద్రాల్లోని 1906 మంది అభ్యాసకులు అధికారులు నిర్వహించిన తుది పరీక్షల్లో పాల్గొన్నారు. మండలంలోని కటారుపల్లి, మద్ది వారి గొంది, ఎర్రచేనుపల్లి, తూ పల్లి, మునగలవారిపల్లి, రెక్క మాను, కమతంపల్లి,తదితర గ్రామాల్లో నిర్వహించిన కేంద్రాలను అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభరెడ్డి, ఏపీఎం సూర్యనారాయణ, సీసీలు షాకీర్, ప్రసాద్ , నిర్మల,యానిమేటర్లు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించిన కార్పొరేషన్ సభ్యులు కె. హనుమంతప్ప



**బళ్లారి మార్చి 15 సీమవార్త:** బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ వార్డులో గల 'అకుల చలమయ్య వీధి ప్రాంతంలోని కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 'స్వచ్ఛ భారత్ 2.0' మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక బృందాలు, పారిశుధ్య కార్మికులను సన్మానించే కార్యక్రమాన్ని 22వ వార్డు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు, కార్పొరేషన్ అకౌంటింగ్ స్థాయీ సంఘం అధ్యక్షులు శ్రీ కె. హనుమంతప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను సన్మానించడంతో పాటు, వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించిన పారిశుధ్య కార్మికులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య తనిఖీ అధికారులు కడ్లే బసవరాజు, పర్వీన్ భాను, సుమారాణి, జోన్-1కు చెందిన కమ్యూనిటీ సమన్వయకర్తలందరూ మరియు వార్డుకు చెందిన మహిళలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేపటి నుంచి పది పరీక్షల ప్రారంభం

టి సుండుపల్లె మార్చి 15 సీమ వార్త

మండల వ్యాప్తంగా రేపటి నుంచి పది తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామని, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు చెప్పారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు కూడా చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## అనూష సేవలకు కానుక సంపూర్ణ పురస్కారం.

....జాతీయ ఉత్తమ సేవా ప్రపూర్ణ పురస్కారం--2026 అందుకున్న అనుష

....రాయదుర్గం మహిళకు జాతీయ స్థాయి గౌరవం -- అనుషకు ఉగాది అవార్డు




**రాయదుర్గం: మార్చి 15 సీమ వార్త:** అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అనుష స్వచ్ఛంద సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన 'జాతీయ ఉగాది పురస్కారం--2026' ను ఈరోజు అందుకున్నారు. ఎం.వీ. రావ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కోట పట్టణం లోనీ షాదీ మంజిల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ నేత మువ్వవరపు లీలా మోహన్ కృష్ణ గారి చేతుల మీదుగా ఈ అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. పేదలు, అనాధలు, విద్యార్థులు, వృద్ధుల సంక్షేమం కోసం అనుష గారు గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. విద్యార్థులకు విద్యా సహాయం, పేదలకు అవసరమైన సాయాలు, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా అనుష మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో ఈ అవార్డును అందించడం ఆనందంగా ఉందని, ఈ గౌరవం భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం పట్ల రాయదుర్గం పట్టణానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఏళ్ల సమస్యకు.. 8 నెలల్లో పరిష్కారం.

-మొదటిపేజీ తరువాయి





బ్రిడ్జి ప్రారంభోత్సవం జరిగింది. ఎమ్మెల్యే సునీత స్వయంగా బ్రిడ్జిపై ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో 2017లో 74కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరైందన్నారు. 1.8కిలోమీటర్ల మేర 42 మరియు 44వ జాతీయ రహదారులను కలపడంతో పాటు బెంగళూరు, హిందూపురం, పెనుగొండ, మడకశిర, పావగడ, రాప్తాడు నియోజకవర్గాల ప్రజలు అనంతపురం పట్టణంలోకి రావడానికి మరియు బళ్లారి, గుత్తి, రాప్తాడు వైపుల నుంచి వచ్చే వాహనాలు తిరుపతి, చెన్నై వెళ్లడానికి ఈ బ్రిడ్జి ఉపయోగపడేలా ప్లాన్ చేశారన్నారు. రైలు వచ్చే సమయంలో గేటు వేసినప్పుడు వాహనదారులు ఎక్కువసేపు నిరీక్షించే పరిస్థితి ఉండేదన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం వచ్చేవారు మరియు విద్యార్థులు, ఆఫీస్ లకు వెళ్లే ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. 2017లో పనులు ప్రారంభించగా.. 55కోట్ల నిధులతో తమిళనాడుకు చెందిన ఒక కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకొని ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. అయితే 70శాతం పనులు పూర్తి అయ్యాక.. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వంలో ఈ పనులు ఆగిపోయాయన్నారు. ఆ కాంట్రాక్టర్ మిగిలిన పనులను పూర్తి చేయనందున పనులను రద్దు చేశారన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి 25 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చామన్నారు. ఎస్కేసీ కాంట్రాక్టర్లు కేవలం 8నెలల్లో పై బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల బెంగళూరు-చెన్నై- హైదరాబాద్ మూడు రహదారులను కలిపే విధంగా ఉంటుందని.. ఈ మార్గంలో ప్రయాణించే వారికి ఇక కష్టాలు ఉండవన్నారు. దాదాపు ఈ బ్రిడ్జి వలన ఏళ్లపాటు నాతో సహా ఎంతో మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ బ్రిడ్జి అనుకున్న సమయానికన్నా ముందే పూర్తిచేసిన కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. రోడ్డు బాగా ఉందని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బ్రిడ్జిపై అతివేగంగా వెళ్లవద్దని, ఎమ్మెల్యే సునీత ప్రయాణికులకు, వాహనదారులకు సూచించారు. ఇంకా రాప్తాడు పరిసర ప్రాంతాల్లో ఉన్న అనేక పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.....

## పల్లె జనం మధ్య...
## "మన పల్లె -- మన నీరు"

-మొదటిపేజీ తరువాయి





"మన పల్లె -- మన నీరు" కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేసే ఉద్దేశంతో దిగువ చెరువు -- కాలసముద్రం సరఫరా కాలువ పనులను నేడు జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే జేసీబీతో ప్రారంభించారు. ఈ సరఫరా కాలువ సుమారు 7 కిలోమీటర్ల పొడవు, 1.60 మీటర్ల వెడల్పు కలిగి ఉంటుంది. వర్షపు నీటిని వృథా కాకుండా చెరువులకు మళ్లించడం ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడం మరియు రైతులకు సాగునీరు అందించడం. ఈ కాలువ ద్వారా ప్రధానంగా మూడు చెరువులకు నీటి లభ్యత పెరుగుతుంది. దిగువ చెరువు 119.24 (నేరుగా ం పరోక్షంగా) 90.98 ఎర్ర ఒడ్డు చెరువు 39.77, 0.78 శ్రీ రంగనాయని చెరువు 536 (నేరుగా ం పరోక్షంగా) 98.25ఈ పనులు పూర్తి కావడం వల్ల సాగునీటి సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారానే ఆరోగ్యం -ఆనందం - ఆత్మశాంతి సాధ్యం

- "అంతర్ముఖ" ఆనంద ఆరోగ్య యోగా శిబిరం ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహణ
- శ్రీ సత్య సాయి ధ్యాన మండలి గురూజీ బిక్షమయ్య





**కళ్యాణదుర్గం, మార్చి 15 సీమవార్త:** ఆధునిక జీవితపు పరుగులో అలసిపోయిన మనిషికి నిజమైన విశ్రాంతి, ఆరోగ్యం, ఆనందం మరియు ఆత్మప్రశాంతి ధ్యానం ద్వారానే లభిస్తాయని శ్రీ సత్య సాయి ధ్యాన మండలి గురూజీ బిక్షమయ్య ఆధ్యాత్మిక సందేశం అందించారు. ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ సాయి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపంలో శ్రీ సత్య సాయి ధ్యాన మండలి, విజయవాడ ఆధ్వర్యంలో "అంతర్ముఖ -- ఆనంద ఆరోగ్య యోగా శిబిరం: సద్గురువుతో ఒకరోజు సజ్జన సాంగత్యం" కార్యక్రమం భక్తి, ధ్యాన, ఆధ్యాత్మిక చైతన్య వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మనిషి అపారమైన అభివృద్ధి సాధించినప్పటికీ అంతరంగ వికాసాన్ని మరచిపోవడం వల్ల మానసిక అస్థిరత, ఆందోళన, శారీరక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. బయటి ప్రపంచంలో సుఖాన్ని వెతికే మనిషి, తనలోనే ఉన్న ఆనందస్వరూపాన్ని గుర్తించలేక బాధపడుతున్నాడని తెలిపారు.

ఋషులు సూచించిన యోగా మార్గం, ధ్యాన సాధన ద్వారా మనసుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం, జీవితానికి పరిపూర్ణత లభిస్తుందని ఆయన వివరించారు. అద్వైత భావనతో సమాధి ధ్యానం చేయడం ద్వారా అంతర్ముఖ ఆనందాన్ని అనుభవించవచ్చని తెలిపారు. తన వ్యక్తిగత ఆధ్యాత్మిక ప్రయాణాన్ని వివరించిన గురూజీ, చిన్ననాటి నుంచి అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ స్వామి వివేకానంద, శ్రీ సత్య సాయి బాబా, శ్రీ షిరిడి సాయిబాబా, మహర్షి వేదవ్యాసుల బోధనలను ఆదర్శంగా తీసుకుని యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు ఆత్మశాంతిని పొందినట్లు తెలిపారు. ఆ అనుభవాన్ని సమాజంతో పంచుకోవాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన సతీమణి సూర్యకుమారి సహకారంతో ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ అంతర్ముఖ యోగ ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మనిషి ఆనందం కోసం ప్రపంచాన్ని చుట్టేస్తున్నప్పటికీ నిజమైన ఆనందం అంతరంగంలోనే ఉందని, ధ్యానం ద్వారా ఆత్మాన్వేషణ జరిపితే ఆరోగ్యం, మానసిక సమతుల్యత, ఆధ్యాత్మిక ప్రశాంతత సహజంగా లభిస్తాయని గురూజీ పేర్కొన్నారు. మహానంది కేంద్రంగా నిర్వహిస్తున్న అంతర్ముఖ ఆనంద ఆరోగ్య యోగ శిబిరాలు అనేక మందికి జీవిత మార్పుకు దారి చూపుతున్నాయని తెలిపారు. విశ్వాసం, నమ్మకంతో సాధన చేస్తే ఊహించని మార్పు అనుభవించవచ్చని ఆధ్యాత్మిక అభిలాషులను ఈ సాధనలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకలాపాలు, మహానుభావుల జీవిత సందేశాలను వీడియో ప్రదర్శన ద్వారా వివరించారు. శ్రీ సత్య సాయి ధ్యాన మండలి సభ్యులతో పాటు మహిళలు, ఆధ్యాత్మిక సాధకులు విశేషంగా పాల్గొన్నారు.

# అనంత అర్బన్ బ్యాంక్ ద్వారా.... ప్రజలకు ఆర్థిక వెలుగులు.









.....ఘనంగా అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభ.

.... బ్యాంకు చైర్మన్... జే ఎల్ మురళీధర్ రాయల్ ఆధ్వర్యంలో 110 వ మహా జనసభ కార్యక్రమాలు.

**అనంతపురం మార్చి 15 సీమ వార్త.:** స్థానిక సుభాష్ రోడ్డు నందుగల శ్రీకృష్ణదేవరాయ భవన్ శ్రీశీ అనంతపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు 110వ మహాజన సభను అర్బన్ బ్యాంకు డైరెక్టర్ ,,జె. రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బ్యాంకు చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ అనంతపురం ప్రజల ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని ,పేద మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడానికి సామాన్యులకు అత్యంత చేరువుగా బ్యాంక్ కార్యకలాపాలు అందజేస్తున్నాయని పేద మధ్యతరగతి కుటుంబాల లో ఆర్థిక వెలుగులో నింపడానికి మా పాలకవర్గం సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని ,ఈ ఆర్థిక సంవత్సరం 200 కోట్ల డిపోసిట్స్ ను సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రిజర్వు బ్యాంక్ వారి ఆదేశాల ప్రకారం బ్యాంకు అఫ్ మేనేజ్ మెంట్ చేయడానికి బైలా సవరణకు ప్రతిపాదనలు పెట్టామని ,ప్రిఫరెన్సియల్ షేర్స్ పెంచాడనికి. కూడా. మహాజన సభ యందు తీర్మానాలు ఉంచగా. సభ్యులు. ఏకాభిప్రాయంతో ఆమోదించడం జరింగింది , బ్యాంకు సీఈఓ నవీన్ కుమార్ బ్యాంకు యొక్క 2026-27 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది .ఎన్ పి ఏ 0% కలిగి ఉందని, బ్యాంక్ షేర్ హోల్డర్లకు ఈ సంవత్సరం కూడా డివిడెండ్ ఇవ్వనున్నామని తెలియజేశారు ,ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నెఫ్ట్ , ఆర్టిజిఎస్ తోపాటు త్వరలోనే ఏటీఎం కార్డు సదుపాయాలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో అనేక జాతీయ బ్యాంకుల తో సైతం అర్బన్ బ్యాంక్ పోటీ పడి అగ్రస్థానంలో కొనసాగుతోందని భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంక్ సేవలో అనంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి తొడపడతాయని తెలియజేశారు .. ఈ కార్యక్రమానికి బ్యాంకు సీఈఓ నవీన్ కుమార్, వైస్ చైర్మన్ లు వద్దే సుబ్రహ్మణ్యం ,ఎం చంద్రశేఖర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, పి కృష్ణకుమార్, బి.రమణయ్య, గోల్డ్ భాష , రోళ్ళ భాస్కర్, జె .రామాంజనేయులు , దెరంగుల వెంకటాద్రి,చింతా భాస్కర్ ,ఎల్ .అనిల్ నాయుడు, పుళ్ళప్ప, బ్యాంక్ మేనేజర్లు ఖాజా , మేఘన , చంద్రశేఖర్ , రాధ , మరివైజ్ బ్యాంకు సిబ్బంది ,ఉద్యోగులు పెద్ద ఎత్తున ఖాతాదారులు డిపాజిట్ దారులు అనంత ప్రజలు పాల్గొన్నారు.

# సాగు నీటి కష్టాలతో సతమతం

ఆరుగాలం కష్టించి పనిచేసే అన్నదాతకు గడ్డు కాలం దాపురించింది. సాగు నీటి కష్టాలు తప్పడం లేదు. రోజురోజుకు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. విద్యుత్ కోతలు మామూలే. పొట్ట దశలో ఉన్న పొలాలకు నీళ్లు సరిపోవడంలేదు. ఫలితంగా అనేక చోట్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. గతంలో ఎండాకాలంలోనూ జలకళను సంతరించుకునేవి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది. నీళ్లు లేక చెరువులు ఎండిపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 800 వరకు చెరువులు ఉన్నాయి. మూసీ పరీవాహక ప్రాంతాలైన భూదాన్ పోచంపల్లి, వలిగొండ, బీబీనగర్, రామన్నపేట చెరువుల్లో పరిస్థితి బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు. రోజురోజుకు నీటి నిల్వలు పడిపోతున్నాయి. ఫిబ్రవరిలో జిల్లా సగటు 6.49 మీటర్లుగా నమోదైంది. జనవరితో పోలిస్తే ఒక మీటరు కిందకు పడిపోయింది. నారాయణపురంలో అత్యధికంగా 10మీటర్ల లోతులో నీళ్లున్నాయి. ఆత్మకూరు (ఎం)లో 9.87, రామన్నపేటలో 8.58, బొమ్మలరామారంలో 8.58, తుర్కపల్లిలో 8.14, రాజాపేటలో 7.42, యాదగిరిగుట్టలో 7.19 మీటర్ల కింద నీళ్లు ఇంకిపోవడంతో నీటి మట్టం పడిపోయింది.

**కరెంట్ కోతలు మూమూలే..**

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న సర్కార్.. సరఫరాలో భారీ కోతలు విధిస్తున్నది. కనీసం 12 నుంచి 14 గంటలూ సరఫరా చేయడం లేదు. తెల్లవారు జామున 4 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే కరెంట్ అందుతున్నది. ఇందులో మధ్యలో కోతలు విధిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, స్టార్టర్లు కాలిపోతుండటంతో అదనపు భారం తప్పడంలేదు. జిల్లాలో అధిక శాతం మంది వరే సాగు చేశారు. అన్ని చోట్లా వరి పొట్ట దశకు వచ్చింది. ఈ సమయంలో సరిపడా నీరు అవసరం. చెరువులు ఎండిపోవడం, భూగర్భజలాలు ఇంకిపోవడం, బోర్లు వట్టిపోవడం, కరెంట్ కోతలతో నీరు దొరకడం కష్టమవుతున్నది. రాజాపేట, ఆత్మకూరు, రామన్నపేట, మోత్కూ రు తదితర మండలాల్లోని పొలాలు ఎండిపోయాయి. చేసేదేమీ లేక రైతులు పొలాల్లో బర్రెలు, గొర్రెలు మేపుతున్నారు.

**కాళేశ్వరం జలాలతో జీవం..**

ఇప్పుడున్న పరిస్థితుల్లో పలు మండలాలకు కాళేశ్వరం జలాలే జీవం పోయనున్నాయి. ఆ దిశగా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవడంలేదు. కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి జిల్లాలోకి కాళేశ్వరం జలాలు వస్తాయి. ఈ సీజన్‌లో ఇప్పటికే తుర్కపల్లి మండలంలోని చెరువులు కాళేశ్వరం జలాలతో కళకళలాడుతున్నాయి. గతంలో తుర్కపల్లి మండల నుంచి భువనగిరి మండలంతోపాటు, బీబీనగర్‌లోని పలు గ్రామాల్లోకి కాళేశ్వరం జలాలు వచ్చేవి. ఈ ఏడాది తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలకు మాత్రమే నెలపాటు గోదావరి జలాలు వదిలారు. ఇక్కడి నుంచి బొమ్మలరామారం మీదుగా బీబీనగర్, భువనగిరి మండలాల్లో ని పలు గ్రామాలకు నీటిని తరలించే అవకాశం ఉంది. బిక్కేరు వాగు పరీవాహకంలో నీటి కష్టాలు తప్పడంలేదు. గంధమల్ల రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం జలాల విడుదలతో బిక్కేరు వాగు ప్రవహిస్తోంది. ఇది కొలనుపాక నుంచి మోత్కూరు మీదుగా అడ్డగూడూరు మండలానికి చేరుకుంటుంది. బిక్కేరు నుంచి జలాలను వదిలితే చెరువులు, చెక్ డ్యామ్‌లు జలకళను సంతరించుకుంటాయి. దీంతో భూగర్భ జలాలు పెరిగి, బోర్లు పోసే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

**ఎండుతున్న వరి పొలాలు**

గుండాల, మార్చి 14: మండలంలోని పలు గ్రామాల్లో పొట్టకొచ్చిన వరి చేలు నీరు లేక నెర్రెలుబారి ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు పడిపోవడంతో నీరందక వరి పంట ఎండిపోతున్నది. వరి పంట పాలు పోసుకునే దశలో నీరు అధికంగా అవసరం. బోర్లు, బావుల్లో నీరు లేకపోవడంతో రైతులు వరుస తడులపై పంటలకు నీరందిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వరుస తడులకు నీరందక పంటలను పూర్తిగా గొర్రెల మేతకు వదిలేస్తున్నారు. గుండాల మండలంలోని బిక్కేరు వాగు ప్రాంత రైతులు తమ పొలాలు కాపాడుకునేందుకు రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నారు. వోల్టేజీతో పాటు మధ్యలో కరెంట్ ట్రిప్ అవడం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని నవాబ్‌పేట రిజర్వాయర్ నుంచి దేవాదుల కాల్వల ద్వారా గుండాల మండలానికి సాగునీరు అందిస్తే తప్ప పంటలను రక్షించుకునేందుకు వేరే మార్గం లేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4 దఫాలుగా సాగునీరు అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూశారని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నేటి ప్రభుత్వం సాగునీరు అందిస్తామని చెప్పడమే తప్ప విడుదల చేయడం లేదని వాపోతున్నారు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా సాగునీటిని పూర్తి స్థాయిలో విడుదల చేస్తే మండలంలోని చెరువులు, కుంటలు నిండి సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టకపోవడంతో జనగామ జిల్లా దేవరుప్పుల, పాలకుర్తి ప్రాంతాలకు అక్కడి ప్రజాప్రతినిధులు నీటిని వాటాకు మించి తరలించుకు పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి గుండాల మండలానికి సాగునీరు అందించాలని వేడుకుంటున్నారు. తుర్కలశాపూరం గ్రామంలో కమ్మంపాటి సోమ సాయిలుకు చెందిన వరి చేలో శుక్రవారం గొర్రెలను మేతకు వదిలారు. సోమసాయిలు తన 2.5 ఎకరాల పొలంలో వరి సాగు చేశాడు. ఇటీవల భూగర్భ జలాలు పడిపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో 2.5 ఎకరాలచేనుకు నీరందక పోవడంతో వరి చేనును గొర్రెలకు మేతగా వదిలేశాడు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగునీటిని విడుదల చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**బుద్ధారంలో ఎండుతున్న పొలాలు**

నల్లగొండ రూరల్,మార్చి 14 : నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో పలువురి రైతుల పంటలు పొట్ట దశలో ఎండిపోయే